అమృతాంజనీవారి
శ్యామరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 42

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

అమృతాంజనము
అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన లిమిటెడ్, మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

గురువారం 14-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 న॥ పై॥

ఆంధ్ర, మద్రాసు, మైసూరులకు త్వరలోనే ఉమ్మడిపోలీసుదళం

చెకోస్లవాకియా పోలండ్‌లకు స్థానం: రష్యా పట్టుదల

ఇటలీనికూడా రానివ్వాలని పాశ్చాత్యుల వాదం: జనీవా చర్చలలో తిరిగి పేచీ

జనీవా, మే 13: ప్రాక్పశ్చిమ దేశాలవిదేశాంగమంత్రులు నిన్న రెండవసారి సమావేశమైనప్పుడు ఈ చర్చల్లో ఏ యే దేశాలు పాల్గొనాలనే అంశంపై తిరిగి వాగ్వాదం ప్రారంభమైనది. నాలుగుఅగ్రరాజ్యాలతో సమానమైన హోదాలో పోలెండు, చెకోస్లొవాకియా దేశాలు కూడా పాల్గొనడానికి సమ్మతించాలని, ఈ అంశం పరిశీలనానికి ప్రాధాన్యమివ్వాలని సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికో ప్రతిపాదించారు. దానిని పశ్చిమరాజ్యాల విదేశాంగమంత్రులు ప్రతిఘటించారు.

సమావేశం కార్యక్రమానికి సంబంధించిన విషయాలు గురించిన వాగ్వాదానికి స్వస్తిచెప్పి, ప్రాక్పశ్చిమాల వివాదాల పరిశీలనానికి ఉపక్రమించాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ మారిస్ కన్‌డీ మర్విల్లీ, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ కోరినారు. అందుకు అసమ్మతి తెలియపరచుతూ శ్రీ గ్రోమికో పైనపేర్కొన్న విధంగా ప్రతిపాదించారు.

నిన్న 90 నిమిషాలసేపు చర్చలు సాగినవి. ఈ సమస్య అపరిష్కృతంగా ఉండిపోయినది. దానిగురించిన చర్చ నేటికి వాయిదా పేశారు.

ఇది కార్యక్రమానికి సంబంధించిన అంశం కాదని, ప్రధానమైన రాజకీయ సమస్య అని సోవియెట్ ప్రతినిధి ఒకరు చెప్పారు. తన ప్రతిపాదనపై నిర్ణయం జరపాలని రష్యా పట్టుపట్టుతుందని ఆయన అన్నారు.

కార్యక్రమం గురించి ఏర్పడిన రెండవ వివాదం ఇది మొదటిది ఉభయ జర్మనీలు పాల్గొనడానికి సంబంధించినది. 34 గంటలసేపు వాగ్వాదం సాగిన తరువాత ఉభయ జర్మనీల ప్రతినిధులు పరిశీలకులుగా సమావేశంలో పాల్గొనడానికి రష్యా సమ్మతించినది.

గ్రోమికో వాదం

పోలెండు చెకోస్లొవాకియాల ప్రతినిధులు పరిశీలకులుగా పాల్గొనాలనే సూచనను శ్రీ గ్రోమికో నిరాకరించారు. "జర్మనీ దురాక్రమణ దారులతో యుద్ధం సాగిన కాలంలో పోలెండు చెకోస్లొవాకియాల ప్రజలు పరిశీలకులుగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.

ఈ వాగ్వాదంకొలది రోజులపాటు సాగినా చివరికి శ్రీ గ్రోమికో రాజీ పడతారని పశ్చిమదేశాల పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

రష్యా ప్రతిపాదనకు పోటీగా సమావేశంలో ఇటలీ పాల్గొనాలని పశ్చిమదేశాల ప్రతినిధులు నిన్న సూచించారు.

ఆయా దేశాలకు సంబంధించిన సమస్యలు చర్చకు వచ్చినప్పుడు పోలెండు, చెకోస్లొవాకియా పాల్గొనడానికి, ఇతర విషయాలపై చర్చలలో పాల్గొనకుండా ఉండడానికి పశ్చిమదేశాలు సమ్మతించవచ్చునని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు దేశాలు పాల్గొనడానికి అంగీకరించితే ఇటలీకి సంబంధించిన అంశాలపై చర్చలలో ఆ దేశం పాల్గొనడానికికూడా అంగీకరించాలని పశ్చిమదేశాలు తెలుస్తున్నవి.

జర్మనీ సమస్య పరిష్కారానికి నాలుగు అగ్రరాజ్యాలకు అధికమైన బాధ్యతలు ఉన్నదని, రాయబారాలు సాగించడానికి ప్రారంభంలో ఈ దేశాలు మాత్రమే పాల్గొనాలని, చర్చల దృష్ట్యా అవసరమైతే ఇతర దేశాలు తరువాతి పాల్గొనవచ్చునని పశ్చిమరాజ్యాలు వాదిస్తున్నవి.

"రాయబారాలు పాగించడానికి మనం జనీవాలో సమావేశమైనాయి కార్యక్రమానికి సంబంధించిన అంశం దానికి అడ్డుగా కూడదని సోవియెట్ ప్రతినిధి అంగీకరిస్తారని ఆశిస్తున్నా" నని నిన్నటి చర్చల్లో ఒకదశలో శ్రీ

(2 వ పేజీ చూడుము)

అంతరిక్షంలోకి మానవుని యాత్ర

ఈతరంలోనే చూడవచ్చు: రష్యన్ శాస్త్రవేత్త అంచనా

న్యూఢిల్లీ, మే 12: అంతరిక్షంలోకి మానవుని తొలియాత్రను ఈతరం ప్రజలలో చాలామంది చూడగలరని శ్రీ విలియమ్ రష్యా అంతరిక్ష యాత్ర శాస్త్రవేత్త శ్రీ ఎల్. ఐ. సెడోవ్ ఇవాళ్ళ చెప్పారు. ఇంకా అన్నారు: "చంద్రుడిని చేరుకోడం ఆధ్యాత్మికభావిలో సాధ్యమే. సిద్ధాంతరీత్యా ఈ సమస్య పరిష్కారమైనది. ఆచరణలో ఇంకా పరిష్కరించలేదు. ఇది ఎప్పుడు జరుగుతుందో చెప్పడం కష్టం. ఇతర గోళాలకు మానవుని తొలియాత్రను మనలో చాలామంది చూచే అవకాశం ఉన్నది."

రోదసిలోకి వెళ్ళినతరువాత అక్కడి జీవనం నిరపాయంగా, సురక్షితంగా తిరిగిరావడం ఒక సమస్య అని ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సెడోవ్ అన్నారు. రోదసిలోకి విజయవంతంగా స్పుత్నిక్‌లను పంపించిన ఫలితంగా అంతరిక్షానికి సంబంధించిన చాలా వివరాలు తెలియవచ్చినవనీ, రాకెట్ సాంకేతికశాస్త్రం చాలా అభివృద్ధి చెందిందనీ, ఇతర గోళాలలోకి రాకెట్లను పంపించవచ్చునీ ఆయన వివరించారు.

త్వరలో ఇరాన్‌కు రాష్ట్రపతి ప్రయాణం

లండన్, మే 12: భారత రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ వీలయినంత త్వరలో ఇరాన్ సందర్శించగలరని కేంద్రము భావిస్తున్నట్లు ఇరాన్ "షా" వీడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. పాకిస్తాన్‌తో సోదరసంబంధాలు ఇరాన్‌లో నెలకొనివున్నవి, భారత దేశంతోకూడా స్నేహసంబంధాలు కలిగివున్నదని తెలిపారు. రాజ్యకూటాలతో చేరరాదన్న భారతవిధానం గురించి అడిగగా, ప్రతి దేశానికి తనవిధానం నిర్ణయించుకునే స్వేచ్ఛఉండాలన్నారు.

1800 మంది పోలీసులతో ఏర్పాటు: మద్రాస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ వెల్లడి

హైదరాబాద్ చర్చలలో పథకం తయారీ: కేరళకూడా చేరడానికిఅవకాశం

హైదరాబాదు, మే 13: మైసూరు, దక్షిణ ప్రాంతీయ మండలిలోని మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లకు కలిపి త్వరలోనే సమిష్టి పోలీసుదళం ఏర్పడుతుందని మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ ఎస్. బాలకృష్ణషెట్టి ఇవాళపత్రికా ప్రతినిధులతో చెప్పారు.

శ్రీ షెట్టి, దక్షిణ ప్రాంతీయ మండలిచే ఈ మూడు రాష్ట్రాలకు కలిపి సమిష్టి పోలీసుదళం ఏర్పాటుకు సంబంధించిన ప్రత్యేక కమిటీకి కన్వీనరుగ వుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ ఎ. కె. కె. నంబియార్, మైసూరు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ ఎస్. యన్. హోసేల్లి వారివారి రాష్ట్రములకు ప్రతినిధులుగా సమావేశంలో పాల్గొన్నారు.

సమిష్టి దళము నకు అదనపుసిబ్బందిని సమకూర్చుకొనుటకు మైసూరుకు వ్యవధి ఇవ్వవలసి వచ్చినందున సమిష్టి పోలీసు దళం నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందని శ్రీ షెట్టి అన్నారు. మైసూరుకు మనుష్యులు లభించగానే సమిష్టి పోలీసుదళ నిర్మాణమునకు, సమిష్టి శిక్షణకు కార్యక్రమం ప్రారంభమౌతుందని చెప్పారు.

"ఇప్పుడు వచ్చినప్పుడు వచ్చి సమిష్టి పోలీదళం పథకంలో చేరటానికి కేరళకు అవకాశం వుంచాం. (ప్రస్తుతానికి ఈపథకంతో చేరకుండా వుండాలని కేరళ నిశ్చయించుకుని వుంది) ఈ పథకంలో పాల్గొనే ప్రతి రాష్ట్రం సమిష్టి పోలీసుదళమునకు నాలేసి కంపెనీలను సమకూర్చాలి. ఒక్కొక్క కంపెనీలో 150 మంది వుంటారు. అగ్రేగాక ప్రతిరాష్ట్రం 60 లేక 70 మందితో కూడిన హోమ్ గార్డ్స్ కంపెనిని సరఫరా చేస్తారు.

ఈ సమిష్టి పోలీసుదళమునకు ప్రతి సంవత్సరం రెండు నెలలు సమిష్టి శిక్షణ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, రాష్ట్రాలకు కలిపి సమిష్టి పోలీసుదళం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పైమూ రాష్ట్రాలపోలీసుఇన్‌స్పెక్టరు జనరల్సుఇక్కడ సమావేశమై చర్చించారు.

సమిష్టి పోలీదళ నిర్మాణమును గూర్చి దక్షిణప్రాంతీయమండలి ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాల ఇన్‌స్పెక్టరు జనరల్సుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసివున్నారు. అయితే కేరళ రాష్ట్రం ప్రస్తుతం ఈ పథకంలో చేరకూడదని నిశ్చయించింది. అందువలన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు మాత్రం ఉపయోగించే పథకమును రూపొందిస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్సు రేపు సమావేశమై చర్చలు కొనసాగిస్తారు.

మలయావారికి వైమానిక శిక్షణ

ఎయిర్ మార్షల్ ముఖర్జీ ఆహ్వానం

కౌలాలంపూర్, మే 12: వైమానిక కార్యకలాపాలకు సంబంధించిన సమస్త రంగాలలోను మలయావారికి శిక్షణ యివ్వటానికి భారతదేశం ఎంతో ఆసందిస్తుందని భారతీ వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ముఖర్జీ, నేడిక్కడికి రావటంతోనే విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

విమాన చోదకులను, సాంకేతిక నిపుణులను, పాలక సిబ్బందిని తయారుచేయటానికి కావలసిన సరుపాయాలు భారతదేశానికి ఉన్నాయని వీరన్నారు.

2 విమానాలు కూలి 33 మంది మృతి

బాల్టిమోర్, మే 12: కాపిటల్ ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన రెండు విమానాలు నేలకూలిన ఫలితంగా 33 మంది మరణించినట్లు తెలియవచ్చింది.

ఈ విమానాలు అట్లాంటాకు పోతూ ప్రమాదాలకు లోనైనాయి.

ఎస్. జి. వోల కార్యదర్శికి బర్తరఫ్ నోటీస్

సంజాయిషీకి వారం గడువు

హైదరాబాదు, మే 12: ఉద్యోగంనుండి ఎందుకు బర్తరఫ్ చేయకూడదో ఏడురోజుల్లోగా సంజాయిషీ చెప్పుకోగోరుతూ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములుకు నోటీసు జారీచేసినట్లు ఆ సంఘం ప్రతినిధి తెలియజేశారు.

మెడికల్ లీవులో వుండగా నాన్ గజెటెడ్ వుద్యోగులసభకు అభ్యర్థితి వహించాకనీ, బదిలీ వుత్తర్వులనువుల్లంఘించారనీ, పనిలో నిర్లక్ష్యంగా వున్నారనీ ప్రభుత్వానికి స్వతంత్రేకంగా ఉపన్యాసాలు చేశారనీ శ్రీ శ్రీరాములు మీద ఆరోపించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ ఉద్యోగులు నడవడి నిబంధనలకు భిన్నంగా వున్నాయని ప్రభుత్వం తెలియజేశారు.

సమితి విజ్ఞప్తి

హైదరాబాదు, మే 13: నాన్ గెజెటెడ్ వుద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములకు వుద్యోగంనుండి బర్తరఫు చేస్తామంటూ జారీ చేసిన వుత్తర్వును వుపసంహరించుకోవలసిందిగా రాష్ట్ర వుద్యోగుల సంఘాల సమిష్టి కార్యాచరణ సమితి ప్రభుత్వానికి విన్నవించారు.

ప్రతీకార చర్యలను విరమించి, తమ ఉద్యోగులను విశ్వసించి ఉద్యోగుల కనీస కోర్కెలను గుర్తించి వెంటనే నిర్ణయాలను ప్రకటించాలని కూడా సమిష్టి కార్యాచరణమండలి ప్రభుత్వాన్ని కోరారు.

ఫిబ్రవరి 27 తేదీన 'క్విట్ పెన్సిల్' దినంలో పాల్గొన్న ఉద్యోగులపై పనిబట్టి ప్రతీకార చర్య తీసుకుంటున్నందుకు ప్రభుత్వ చర్యను నిరసించారు.

ఈ ప్రతీకార దృక్పథం ప్రభుత్వం పెట్టుకున్న సామ్యవాద ధరలీ సమాజ నిర్మాణం, లేక శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యాలకు విరుద్ధమని సమిష్టి కార్యాచరణ సమితి ప్రకటించారు.

దేశంలో మరో 8 ఇంజనీరింగ్ కళాశాలలు: ఒకటి వరంగల్‌లో ఏర్పాటు

ఐదేళ్లవరకు అదనపుఖర్చు సగం కేంద్రమే భరిస్తుందని కబీర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 13: వరంగల్లుతో సహా ఎనిమిదిచోట్ల ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. వీటిల్లో 250 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. ఈసారి సివిల్ ఇంజనీరింగు విద్యకంటె మెకానికల్ ఎలెక్ట్రికల్, శాఖలకు వీటిల్లో ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తారు. ఈ కళాశాలలు స్థాపనకయ్యే ఖర్చుగాక ఐదేండ్లవరకు కాగల సాలీనా ఖర్చులో సగం కేంద్రమే భరిస్తుంది.

విజ్ఞానశాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల, విద్యామంత్రుల, సమావేశంలో చెప్పారు.

ప్రభుత్వం స్థాపించదలచిన ఈ మిగతా ఏడు ఇంజనీరింగు కళాశాలలు వరంగల్లు మెంగళూరు, భోపాల్ నాగపూరు అలహాబాగు, దుర్గాపూరు, జంషెడ్ పూరులలో ఏర్పాటవుతాయని దేశం నలుమూలలనుంచి వచ్చే విద్యార్థులందరికి వీటిల్లో ప్రవేశం వుంటుందని సిబ్బందిని కూడా అదేవిధంగా తీసుకుంటారని శ్రీ కబీర్ తెలిపారు. ఈ ప్రాంతీయ కళాశాలలు ఆయా ప్రాంతాల విద్యార్థులకే ఎక్కువగా ఉపకరించగలవని భావిస్తున్నట్లు వివరించారు.

ఈ ఇంజనీరింగు కళాశాలలు మొదటిసారిగా దేశంలో అసలు ఈ ఇంజనీరింగు విద్య స్వభావాన్నే ఇక మార్చివేయగలవని చెప్పారు. వీటిల్లో చేరే 250 మంది విద్యార్థులలో 70 మంది సివిల్, 90 మంది మెకానికల్, మరో 90 మంది ఎలెక్ట్రికల్, శాఖలలో ప్రవేశిస్తారని తెలిపారు. మెటలర్జీ వంటి శాఖలు కూడా ప్రారంభించి శిక్షణ ఇచ్చే ఉద్దేశం ఉన్నదన్నారు. అధ్యాపకుల జీతబత్తెములు సంతృప్తికరంగా ఉంటేనే విద్యార్థాయి చక్కని ప్రమాణాన్నందుకుంటుందన్న విషయం కేంద్రప్రభుత్వానికి తెలుసని అందుకే లెక్చరర్, అసిస్టెంటు ప్రొఫెసర్లు, జీతాలస్కేళ్లు కేంద్రప్రభుత్వోద్యోగాలలో కొన్నిటికి సరిసమానంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించామని వివరించారు.

వచ్చే ఐదేళ్ళకు కాగల అదనపు ఖర్చు కేంద్రమే భరిస్తుందని కూడా శ్రీ కబీర్ వెల్లడించారు. కళాశాలల ఏర్పాటుకయ్యే ఖర్చుమాత్రమే గాక, వచ్చే ఐదేళ్లలోను సాలీనా అయ్యే ఖర్చులో కూడా సగభాగం కేంద్రప్రభుత్వమే భరిస్తుందన్నారు. అప్పటికి ఈసారి ఏర్పాటుకాగల ఆర్థిక సంఘం రాష్ట్రాలకయ్యే అదనపు ఖర్చు వివరాలను దృష్టిలో ఉంచుకుని నివేదిక తయారుచేస్తుందని చెప్పారు.

సరిహద్దున పాక్ యుద్ధ సన్నాహాలు!

కరాంగంజ్, మే 12: సుతార్ కండీకి అభిముఖంగా, తమ సరిహద్దులోపలివైపున పాకిస్తాని సైన్యాలు మళ్ళీ కొత్తగా యుద్ధవ్యూహాల నిర్మాణానికి పూనుకున్నాయని యిక్కడి అధికార వర్గాలవారు నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రదేశం యిక్కడికి ఎనిమిది మైళ్ళే ఉంది.

పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వర్ దయాళ్, నిన్న సిల్హెట్ నుంచి యిక్కడికి వస్తూ, పాకిస్తానీ సైనికులు వీటిని నిర్మిస్తూ వుండటం స్వయంగా చూచారని యీ వర్గాలు తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా గ్రాంటుపాఠశాలలు

శ్రీకాకుళం, మే 10: శ్రీకాకుళం జిల్లాలోని ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు ఈనెల మొదటి తేదీనుంచీ ప్రభుత్వ నిర్వహణలోకి మారినవి. ఈ పథకాన్ని అమలుజరిపేందుకు శ్రీ పాణిగ్రాహి సత్యనారాయణ పట్నాయక్ ప్రత్యేకవిద్యాశాఖాధికారిగా నియమితులైనారు. సాధారణ జిల్లావిద్యాశాఖాధికారిగా శ్రీ కె. బాపయ్య నియమితులైనారు. ఈ జిల్లాలో మే నేజర్ల నిర్వహణలో 1264 గ్రాంట ప్రాథమిక పాఠశాలలూ, 854 జిల్లాబోర్డు ప్రాథమిక పాఠశాలలూ, 97 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలూ, 3 పంచాయతీ ప్రాథమిక పాఠశాలలూ, 100 బేసిక్ పాఠశాలలూ ఉన్నవి. (స్వ. వి.)

పేకేటి విజ్ఞప్తి

ఈ నెల 12, 14, 16 తేదీలలో తుని, అనకాపల్లి, విశాఖపట్టణములలో "రంగూన్ రౌడీ" నాటకము ప్రదర్శనములలో నేను జయరాం పాత్ర ధరించడానికి కొందరు మిత్రులు పత్రికి చేశారు. నేను 11 వ తేదీ వరకూ సికింద్రాబాద్‌లో మద్రాస్‌నుంచి ప్రోగ్రాంకోరకు కాచుకుకూర్చుని, ఏ సంగతీ తెలియనంగున మద్రాస్ వచ్చేశాను. సదరు ట్రూపువారు, నాకు తెలియబర్చకుండా నాటక ప్రదర్శనాలకు ప్రయత్నించితే నా కెట్టివిధమైన బాధ్యతయూ లేదని, తుని, అనకాపల్లి, వైజాగ్ పౌరులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మద్రాస్, 12-5-59 పేకేటి

శ్రేష్టమైన శక్తిగల ఆయుర్వేద ఔషధములు
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి

కర్పూరారిష్ట:
అతిసారము, వాంతులతో అతిసారము, పేగుకాలములో గలుగు కడుపులోని వ్యాధులకు మంచి ఔషధము. వెంటనే వ్యాధిని అరికట్టి, రోగికి శీఘ్రముగా ఆరోగ్యము చేకూర్చును. అవసరమునకు ఒక సీసా అంగుబాటులో ఉంచుకోవలెను.

కస్తూరి కల్పరసాయన:
కస్తూరి చే లేఖనాదైన గొప్ప ఔషధము బలహీనముచే కలుగు ఆశక్తతలను, మందగించు వాణిని, త్రగిపోవు ఉష్ణోగ్రతను తిరుగా ప్రసాదించును.

దశమూలారిష్ట:
నరములకు ఒక శక్తివంతమైన టానిక్. నరములను పోషించి శక్తి నిచ్చుటలో అద్భుతమైనది.

అమృతవల్లి కషాయ:
అమృతవల్లి కషాయ పొందువును బాగుపర్చి, రక్తమును వృద్ధిపరచి, బలహీనత, వాతనొప్పులు, గ్రంథులు, చిడుము వగైరాల నయం చేయుటలో శ్రేష్టమైనది.

బృహత్ అమృతవల్లి కషాయ:
రక్తమునకు నూతన శక్తి నిచ్చు ఔషధము. రక్తక్షీణమును బాగుపరిచి, చర్మవ్యాధుల పారద్రోలి, ఆరోగ్యాన్ని యిస్తుంది.

అశోకరిష్ట:
స్త్రీలకు ఒక పాటిలేని టానిక్. స్త్రీలకు గలుగు జబ్బులను పూర్తిగా నయం చేసి ఆరోగ్యము నిచ్చును. ఒకమారు వాడిన దీని గుణము తెలుసుకోగలరు.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కం. ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిట్‌పూర్ రోడ్డు, కలకత్తా-1.
డిస్ట్రిబ్యూటర్లు:
సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంక్ రోడ్డు, నెల్లూరు.

చిల్లర వ్యాపారస్థులకు పంచదార సరఫరా బంద్

టోకువర్తకుల చర్య: రాజధానిలో విపరీతంగా ధరల పెరుగుదల

హైదరాబాదు, మే 10: బియ్యం, తిదితిర ఆహార పదార్థాలధరలు విపరీతంగా పెరగటంతో పాటు పంచదారధర కూడా పెరిగినందున సాధారణంగా ఎప్పటికప్పుడు కొనుక్కునే మధ్యతరగతి జనం బీదజనం చాలా అందోళన పడుతున్నారు.

సేరు రూపాయికి అమ్ముతూ వుండిన పంచదారను ఇవ్వాళ చిల్లరదుకాణాలలో రు 1-4-0 అమ్ముతున్నారు.

కారణం విచారించగా నిజాంఘుగర్ ఫాక్టరీనుండి ఒక నిర్ణీత పద్ధతి ప్రకారం సరుకు పొందే టోకు వర్తకులు చిల్లర వర్తకులకు పంచదార సరఫరా చేయటం లేదని తెలుస్తోంది. పంచదారకు బస్తా ఒకటింటికి ఎక్స్‌ఫాక్టరీ ధర రు 118 లు వుంది. ఈబస్తా ఇప్పుడు రు 125 లు అమ్ముతోంది, ఎక్కువ ధర ఆశించి పంచదార బస్తాలను జిల్లాలకు గవాణా చేస్తున్నట్లు చిల్లర వర్తకులు అంటున్నారు.

పర్మిటు పద్ధతి ఏదో లేలేవరకు అగత్యపడలేదు అని చెపుతున్నట్లు చిల్లర వర్తకుల ప్రతినిధి తెలియజేశారు. మామూలు చిల్లరదుకాణములకు వారానికి బస్తా పంచదార కావలసి వుంటుంది. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని చిల్లర వర్తకులు, వాడకందార్లు ఇబ్బందిని తొలగించాలని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.



గంటల పంచాంగం

వికారినామ సం॥ వైశాఖ శు॥ షష్ఠి
1959 సం॥ మే 14 గురువారం
శు॥ షష్ఠి 13-18 భుక్య 23-6
వర్జ్యం 6-9 ల 7-51 కు.
శు॥ మే 15 శుక్రవారం
శు॥ సప్తమి 13-42 అర్ధరాత్రి 23-54
వర్జ్యం 12-20 ల 13-59 కు.

ఆంధ్రపత్రిక

ఒడిదెయని యొకింతయు
పడరని యప్రియమగు తన పనులందున కగు జా
పౌనలకు వని సేయుదు!
పరాయణము పరమధర్మము పథమును పెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ వైశాఖ శు॥ షష్ఠి
గురువారం

చిన్న పరిశ్రమలు

రెండో పంచవర్ష ప్రణాళిక కూడా పూర్తికావస్తున్నప్పటికీ దేశజనాభాకు వ్యవసాయమే ప్రధానవృత్తిగా వుంటున్నది. మరికొన్ని ప్రణాళికలు అమలు జరిగినా ఈ పరిస్థితిలో మార్పు వుండదు. భూవసతి మీద జనాభా వత్తిడి యథాప్రకారంగానే వుంటుంది. నిరుద్యోగ నివారణకు ప్రణాళికద్వారా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. సంవత్సరంలో కొంత కాలంపాటు వ్యవసాయదారులు సైతం నిర్వ్యాపారంగా వుండక తప్పడంలేదు. అందుచేత మన దేశంలో వ్యవసాయం ఇప్పటి వరకూ స్వయం సంపూర్ణమైన ఒకవృత్తిగా పరివర్తనం కాలేదేమోనని భావించవలసి వస్తున్నది. సేద్యంచేసుకునే భూమి మీద ఇప్పుడున్న వత్తిడి తగ్గాలన్నా, వ్యవసాయం స్వయం సంపూర్ణమైన వృత్తిగా మార్పు చెందాలన్నా దేశవ్యాప్తంగా పరిశ్రమలు వర్ధిల్లక తప్పదు. కేవలం భారీ పరిశ్రమలవల్ల నిరుద్యోగ దుస్థితి నివృత్తికాదనే సంగతి తెలిసిందే. అందుచేత నిరుద్యోగ నివారణకు లఘు పరిశ్రమల అభివృద్ధి ఒక్కటే మార్గం.

అఖిలభారత లఘుపరిశ్రమల మండలి వార్షిక సమావేశం మొన్న రాష్ట్ర రాజధానిలో జరిగినప్పుడు కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా ఇదేవిషయం మరొకసారి స్పష్టపరిచారు. గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కలిగించడానికీ, వారి ఆర్థికస్థితిని చక్కబరచడానికీ చిన్న పరిశ్రమలు ఎంతైనా తోడ్పడగలవన్నారు.

చిన్నవిగాని, పెద్దవిగాని అసలు పరిశ్రమల స్థాపన విషయంలోనే ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకంటే చాలా వెనుకబడి వున్నది. కేంద్రప్రభుత్వం తగినంత ప్రోత్సాహమివ్వడం లేదు; రాష్ట్రం దానికడిగా ముందంజ వేయలేక పోతున్నది. అధికాహారోత్పత్తి లక్ష్యసాధన దృష్ట్యా ఏర్పడవలసిన ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనవిషయంలోనూ, బోధన్‌లో పెట్టదలచిన న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ విషయంలోనూ జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనం. నీటిస్థాపన ఎప్పటికి సాధ్యపడుతుందో కూడా చెప్పలేనిస్థితిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వున్నవి. అందుచేత రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ మొన్నటి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇకనైనా పరిశ్రమల వ్యాప్తి విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయమైనదేదీ లభ్యపడేట్లు చూడవలసిందని ప్రత్యేకించి విజ్ఞప్తిచేశారు. ఈ విజ్ఞప్తి ఎంత హృదయ వేదనతో చేసిందో కేంద్రమంత్రికి అవగాహన అయేవుంటుంది.

ఇప్పటివరకూ ప్రణాళికా రచన అంతా రాష్ట్రాలు ప్రాతిపదికగా తీసుకుని సాగుతున్నదనీ, పారిశ్రామికంగా బాగా అభివృద్ధిచెందిన రాష్ట్రాలలో కూడా అనేక జిల్లాలు ఎంతో వెనుకబడి వున్నవనీ, అందుచేత ఇకముందు జిల్లాలనే ప్రాతిపదికగా తీసుకుని పరిశ్రమలు అభివృద్ధి చేయాలనీ శ్రీ షా అభిప్రాయపడ్డారు. ఈ సలహా ఉత్తమమైనదే కాని, ఆంధ్రప్రదేశ్‌లో అన్నిజిల్లాలు వెనుకబడే వున్నవని వీరు గ్రహించవలసి వుంటుంది.

చిన్నపరిశ్రమల స్థాపనను ఉత్సాహంతో తలపెట్టేవారికి ఆర్థికసహాయం చేయడానికీ, అవరోధాలు తొలగించడానికీ కేంద్రప్రభుత్వం ఒక పథకం అమలుజరపదలచింది. దీనితోపాటు ఏ జిల్లాలో ఏయే ముడిపదార్థాలు విరివిగా లభ్యమవుతవో, అక్కడ ఏ పరిశ్రమలు స్థాపించవచ్చునో తెలియజేసే సమాచారం సేకరించడం ముఖ్యం. ఆంధ్రలో కొన్ని జిల్లా వాణిజ్యమండలులు ఇటీవల ఈ విధమైన విజ్ఞప్తి చేసినవి. రాష్ట్రాలలో ముడిపదార్థాల విక్రయశాలల స్థాపన కంటే ఇది ముందు జరగాలి.

గుమాస్తాను కొట్టిన నేరం

ఇద్దరికి చెరి రు 10ల జరిమానా

పొన్నూరు మే 9: పొన్నూరు పెద్దపోస్టాఫీసులో గుమాస్తా శ్రీ పనిగళ్ళ వెంకయ్యను కొట్టి గాయపరచిన నేరానికి అబ్దుల్ రఫాయీ వరఫ్ రఫూఫ్‌కూ, గాజుల రామకృష్ణయ్యకూ చెరి పదిరూపాయల జరిమానా న్యాయశాఖ రెండవ తరగతి మేజస్ట్రేట్ శ్రీ కె. గోపాలం విధించారు. నవంబరు 7వ తేదీన ఈ నేరం జరిగింది. నేరారోపణల తరఫున అరుగురు సాక్ష్యులను విచారించారు. (స్వ. వి.)

శ్రీ పెల్లేటి గోపాలకృష్ణరెడ్డి ప్రపంచ యాత్ర

మద్రాసు, మే 11: శాసనసభా సభ్యులు, ప్రముఖ మైకొగని యజమాని శ్రీ పెల్లేటి గోపాలకృష్ణరెడ్డి వ్యాపారం నిమిత్తం ప్రపంచ పర్యటనకు ఇవ్వాళ విమానంబాకం విమానాశ్రయం నుండి బయలుదేరి వెళ్ళారు. శ్రీయుతులు ఎ. సి. సుబ్బారెడ్డి, గుప్పూరి జయరామరెడ్డి, మారంరెడ్డి రమణారెడ్డి అనేక మంది బంధుమిత్రులు వీరికి ఆదరపూర్వకంగా వీడ్కోలు ఇచ్చారు.

చక్కెర, కాగితం, వనస్పతి

ఆంధ్రలో వృద్ధిచేసుకోదగ్గ పరిశ్రమలు: వర్తకులకు కేంద్రమంత్రి సలహా

హైదరాబాగు, మే 12: ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర, వనస్పతి, కాగితం పరిశ్రమలకు ఎక్కువ అవకాశం ఉందని, కాబట్టి వర్తకులు ఈ తరహా పరిశ్రమల అభివృద్ధికి పూనుకోవాలని కేంద్రమంత్రి శ్రీ మనూభాయ్ షా ఇవాళ ఆంధ్ర వాణిజ్యమండలి సన్మానపత్రానికి సమాధానమిస్తూ చెప్పారు.

మధ్యరకం, చిన్నరకం పెట్టుబడి దార్లు మామూలు వాడకం వస్తువుల దిగుమతి పరిశ్రమలకు బదులు వైద్యపరికిళ్ళు, కుట్టుయంత్రాలువంటి చిన్న పరిశ్రమలు నెలకొల్పుకో వచ్చునని సలహా ఇచ్చారు.

కాగితం పరిశ్రమ గూర్చి చెప్పుతూ జపాన్‌లో తలకొకటింటికి 30 పౌనుల కాగితం ఉత్పత్తి అవుతుంటే భారతదేశంలో 1.2 పౌనులకాగితం మాత్రమే తయారవుతోందని తెలియజేసి జపాన్‌లో నూటికి 80 వంతుల కాగితం చిన్న కేంద్రాలలో వుత్పత్తి అవుతుందన్నారు.

వర్తకులు అయిగునుంచి పదిటన్నుల ప్రమాణంలో కాగితం కొత్తశాలలను ఏర్పాటు చేయటానికి ముందుకు వస్తే కేంద్ర ప్రభుత్వం అందుకు అవసరమైన సహాయం ఇవ్వగలదని హామీ ఇచ్చారు.

"ఇక చక్కెర పరిశ్రమ విషయంలో యకరంలో చెరుకు దిగుబడి దక్షిణాది అంతటా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా వుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం శాలగు సహకార పందదార మిల్లులను మంజూరు చేశారు. ఇంకా అభివృద్ధికి అవకాశం వుంది. పంచదారతోపాటు మిరాయి, కాగితం పరిశ్రమలను కూడా పెంపొందించుకోవచ్చు. పవర్ ఆల్కహాల్, ప్లాస్టిక్ పరిశ్రమల అభివృద్ధికి కూడా అవకాశం వుంది." అని శ్రీ యం. యం. షా అన్నారు.

సాంకేతిక సలహాసంస్థను ఏర్పాటు చేసి పారిశ్రామికులకు మార్గం చూపించాలని ఆంధ్ర వాణిజ్యమండలికి కేంద్రమంత్రి సలహా ఇచ్చారు.

త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల కర్మాగారాల, న్యూస్ ప్రింట్ ఫాక్టరీ ఏర్పడగలవని శ్రీ షా మరల చెప్పారు. ప్రభుణుల నివేదిక న్యూస్ ప్రింటు ఫాక్టరీకి వ్యతిరేకంగా వుంటే కనీసం మామూలు కాగితం ఫాక్టరీని ఏర్పాటు చేయవచ్చని అన్నారు.

మదనపల్లికి సమాజ అభివృద్ధి కేంద్రం

మదనపల్లి, మే 10: మదనపల్లికి సమాజాభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ పథకానికి గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ చేత ప్రారంభోత్సవం జరిపించే సంగతి పరిశీలించేందుకు శాసనసభ్యుడు శ్రీ టంగుటూరి గోపాలకృష్ణయ్యకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతి వహిస్తారు. శ్రీయుతులు ఓ వెంకట కృష్ణయ్యశెట్టి, ఎస్. మురాద్ షా, ఆర్. రెడ్డప్ప నాయుడు, జి. చక్రపాణిరెడ్డి, ఆర్. కృష్ణమూర్తినాయుడు, పి. రామయ్య చౌదరి, డి. సీతారామయ్య, ఆర్. నరసింహారెడ్డి, ఆనందరాజ్ సుందరం, సి. దాస్ గారలు సభ్యులుగా ఆహ్వాన సంఘం ఏర్పాటైనది. (స్వ. వి.)

ఓటర్లకు గుర్తింపు కార్డులు

నివ్వడంలో అవినీతి నిరోధమునకు

న్యూఢిల్లీ, మే 12: ముగిసిపోబోతున్న ఎన్నికలకు మినహా ఆంధ్రప్రభుత్వ గెజిటులో ప్రకటించిన నిర్ణీత ప్రాంతాలలోని ఓటర్లకు గుర్తింపు పత్రాలు జారీచేస్తారు. 1956 వ సంవత్సరపు ప్రజాప్రాతినిధ్యపు నిబంధనలు-ఎన్నికల జాబితాల తయారీ-లో చేసిన సవరణ దొంగఓట్లు వేయకుండానూ, పోలింగు సమయంలో ఓట్లను గుర్తించడానికి వీలు కల్పించేందుకు చేయబడింది.

ఈ గుర్తింపు కార్డులో ఓటరు యొక్క పేరు, వయస్సు, నివాసం, తదితర వివరాలు వుంటాయి. ఓటర్ల జాబితాల రిజిస్ట్రేషను అధికారుయొక్క సంతకం ప్రతికార్డుపైన ముద్ర వేయబడి వుంటుంది. ఈ కార్డుకు ఆ ఓటరు యొక్క ఫొటోకూడ జతచేసి వుంటుంది. ప్రభుత్వ ఖర్చుతోనే ఆ ఫొటో తీయిస్తారు. ఓటరుగనుక ఫొటో తీయించుకోడానికి నిరాకరించినా, తప్పించుకున్నా అతనికి గుర్తింపుకార్డు తయారు చేయరు. ఓటర్ల జాబితాల రిజిస్ట్రేషను ఆఫీసరువద్ద వుండే ఓటర్ల జాబితా ప్రతిలో ఆ విషయం ఉదహరించబడుతుంది.

ఈ గుర్తింపు పత్రంయొక్క ఒక ప్రతి ఓటర్ల జాబితాల రిజిస్ట్రేషను ఆఫీసరువద్ద వుంటుంది. రెండవ ప్రతి పోలింగు సమయంలో చూపించడానికి ఓటరుకు యివ్వబడుతుంది.

ఆంధ్రప్రభ 'వ్యవహారం'

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్

హైదరాబాదు, మే 12: ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్ (హైదరాబాగు)కు కంపెనీల రిజిస్ట్రారు జారీచేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేటును రద్దుచేస్తూ రిట్ ఇప్పించగోరుతు ఆంధ్రప్రభ విలేఖరి (హైదరాబాగు) శ్రీ టి. వి. కృష్ణ ఒకదరఖాస్తు దాఖలయింది.

ఈ దరఖాస్తు సెక్షన్ జడ్జి శ్రీ మునికన్నయ్యముంగు విచారణకురాగా దాఖలుచేసుకునే విషయం ఆలోచించుటకు మే 19 తేదికి వాయిదా వేశారు. ఈలోగా ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలరిజిస్ట్రారువర్మ మెంటు ప్లీడరులకు నోటీసులు ఇవ్వవలసి కొన్ని కాగితాలు దాఖలు చేయవలసిందిగా అర్జీదారుని ఆదేశించారు.

ఆంధ్రప్రభ విలేఖరి శ్రీ టి. వి. కృష్ణ తమఅర్జీలో రిట్ తేలేవరకు విజయవాడనుండి ఆంధ్రప్రభ దినపత్రికను తీసుకొనిరాకుండా ఆంధ్రప్రభ ప్రయివేటులిమిటెడ్‌ను నిరోధిస్తూ అవసరమైన వుత్తర్వులు జారీచేయవలసిందనికూడా అర్థించారు.

"ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ రామనాథ్ గోయంకా తన కుమారుడు శ్రీ భగవాన్‌దాస్ గోయంకా డైరెక్టరుగా ఇద్దరు డైరెక్టర్లతో హైదరాబాదులో ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్ (ఒకటవ ప్రతివాది) కంపెనీని సృష్టించారు. ప్రతికొరచయితల వేతన నిర్ణయసంఘం సిఫార్సులను, పార్లమెంటు శాసనాన్ని తప్పించుకునేందుకు యీ సృష్టిజరిగింది. ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ప్రైవేటు లిమిటెడ్ ఆర్డినెంగా కొట్టివేయబడగావుంది. అందువలన వ్యాపారపరిస్థితులనుబట్టి ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్‌కు తమ హక్కులను మార్చవలసిన అవసరం లేదు" అని కూడా శ్రీ టి. వి. కృష్ణ అర్జీలో తెలియజేశారు.

ప్రతి రాష్ట్రానికి రెండేసి ముడిసరుకు డిపోల ఏర్పాటు

ప్రభుత్వానికి లఘుపరిశ్రమల మండలి సిఫార్సు

హైదరాబాదు, మే 12: ప్రతిరాష్ట్రంలోను వచ్చే మార్చి 31 నాటికి కనీసం రెండు ముడిసరుకుల డిపోలను ఏర్పాటు చేయాలని అఖిలభారత లఘుపరిశ్రమల మండలి సిఫార్సుచేసింది. కనీసం రెండు రాష్ట్రాలలో లఘుపరిశ్రమలకు మార్కెటింగ్ కార్పొరేషనులను ఏర్పాటు చేయాలని కూడా సిఫార్సు చేసింది.

ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేశారు. సమావేశానికి కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీ యం. యం. షా అధ్యక్షత వహించారు. ఈ సమావేశం నేటితో ముగిసింది.

లఘుపరిశ్రమలకు దిగుమతి లైసెన్సులు, ఆరోగ్యకర నిరూపణ ధృవపత్రాలు జారీచేసే విధానమును సరళం చేయటానికి సంబంధించిన విషయాన్ని గూడా మండలి పరిశీలించింది. లఘుపరిశ్రమలకు సంబంధించిన మాన్యుయల్‌ను తయారుచేయటంలో అభివృద్ధి కమిషనర్లు తీసుకున్న చర్యలను గమనించి మాన్యుయల్‌ను ప్రాంతీయ భాషల్లోకూడా ప్రచురించాలనిసిఫార్సు చేశారు.

మండలి ఇంకా ఈ క్రింది సిఫార్సులనుకూడా చేశారు. ప్రభుత్వశాఖలకు కావలసిన వస్తువులు లఘుపరిశ్రమలలో తయారుచేయగలిగినట్లయితే అటువంటి వాటిని ప్రదర్శనంలో ఏర్పాటు చేయాలి. ఉక్కు, ఇనుము సప్లయి చేయడంలో లఘుపరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

సమాజసేవకు అభివృద్ధి కార్యక్రమము క్రింది గ్రామాలలోని కమ్మరులకు పడ్డంగులకు తిక్కు పదునుపెట్టేవారికు అవసరమైనపరికరాలు సరఫరాచేసే పథకమును మండలి హర్షించారు.

పరమాన సంవత్సరాంతమునకు దేశంలోని లఘు పారిశ్రామిక కేంద్రాలకు అయిగుకోట్ల రూపాయిలు అడ్వాన్సు ఇస్తారు. ఇంతవరకు బ్యాంకు 1600 లక్షు పరిశ్రమల కేంద్రాలకు రు3 కోట్లు అడ్వాన్సులు మంజూరు చేశారు. 1959 జనవరినుండి ఈ పథకమును స్టేటుబ్యాంకు అయిదువందల బ్రాంచీలకు అనుబంధింపజేశారు.

ఆంధ్రప్రదేశ్ బొంబాయి, పశ్చిమ బెంగాలు ఒరిస్సా రాష్ట్రాలనుండి పరిశ్రమలమంత్రులు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ మైసూరులనుండి డిప్యూటీ మంత్రులు చర్చలలో పాల్గొన్నారు. వీరుగాక వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖజాయంటుకార్యదర్శి శ్రీ నాగేంద్ర బహదూర్ ఎగుమతులు దిగుమతుల ప్రధాన కంట్రోలరు శ్రీ ఎస్. యస్. బిల్గ్రామీ. పునరావాస, ఉద్యోగ సాంకేతిక డైరెక్టరు జనరలు శ్రీ ఎస్. ఎ. ఖాదర్ లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనరు శ్రీ ఎ. ఎస్. ఇ. అయ్యర్, శ్రీ జస్వంత్ రాయ్‌కపూర్, శ్రీ హెచ్. సి. మధుర్, భారత వాణిజ్య మండలుల సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. యస్. బన్సాల్ డాక్టరు పి. ఎస్. లోకనాథం కూడా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రాంతీయ సంఘం

హైదరాబాదు, మే 12: ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం ఈసారి సమావేశం మే 29 తేదీ సాయంత్రం 4 గంటలకు శాసనసభ మందిరంలో జరుగుతుంది.

పంజాబ్ నదీజలాల విభజన తగాదా పరిష్కారం

ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ బ్లాక్ ఆశాభావం

న్యూఢిల్లీ, మే 12: పంజాబ్ నదీజలాల విభజన విషయంలో భారత పాకిస్తానుల మధ్య 11 సంవత్సరాలుగా ఉన్న వివాదం పరిష్కృతం కాగలదని ఆశిస్తున్నట్లు ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ నేటిరాత్రి చెప్పారు.

ఈ సందర్భంలో భారతప్రభుత్వంతో చర్చలు సాగించడానికి శ్రీ బ్లాక్ నేటిరాత్రి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఈ వివాదం పరిష్కరించే ప్రయత్నాలతో సన్నిహిత సంబంధం ఉన్న ప్రపంచబ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ డబ్లియు. ఎ. ఇ. ఇల్లిఫ్ కూడా ఆయన వెంట వచ్చారు.

ఈ వివాదం పరిష్కరించడానికి శ్రీ బ్లాక్ ఏలాంటి పథకాలు తయారుచేసి తీసుకొనిరాలేదని శ్రీ ఇల్లిఫ్ అన్నారు. 1954 లో బాంకు చేసిన ప్రతిపాదనలు అధారంగా ఈ తగాయిదా పరిష్కరించే సూత్రాలు గురించి శ్రీ బ్లాక్ వచ్చే కొద్దిరోజులలో భారతి పాకిస్తానుల ప్రభుత్వాలతో చర్చలు సాగిస్తారు.

ఈ ప్రతిపాదనల ననుసరించి సింధు నది ఉపనదులలో మూడు పశ్చిమ నదుల జలాలను పాకిస్తాన్ ఉపయోగానికీ, మూడు తూర్పు నదుల జలాలను భారతదేశం ఉపయోగానికి కేటాయించడం జరుగుతుంది.

శ్రీ బ్లాక్ ప్రకటన

కొయిరోనుంచి ఢిల్లీకి వస్తూ శ్రీ బ్లాక్ బొంబాయిలో శాంతాక్రుజ్ విమానాశ్రయంలో కొలదిసేపు గడిపారు.

క్లిష్టమైనకార్యం నిర్వహించడానికి భారతి పాకిస్తానులకు వచ్చినట్లు, అయితే ఈ ఉభయదేశాల ప్రభుత్వాలతో జరిపే చర్చలఫలితంగా "పంజాబ్ నదీ జలాలవిభజన తగాయిదా సంతృప్తికరమైన విధంగా పరిష్కారం కాగలదని ఆశిస్తున్నట్లు శ్రీ బ్లాక్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

తగాదా పరిష్కారయత్నంలో ఒక పథకం తీసుకొనివచ్చిన సంగతి ఆయన ముచ్చటించలేదు. "నేడు సంవత్సరాలుగా చర్చలు సాగిస్తున్నాము. ఇప్పుడు జరిపే చర్చలు సఫలం అవుతాయనే ఆశిస్తున్నా" నని ఆయన అన్నారు.

శ్రీ బ్లాక్, శ్రీ ఇల్లిఫ్ ఢిల్లీలో మూడురోజులపాటు ఉంటారు. ప్రధాని శ్రీ నెహ్రూను, నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను, ఇటీవల వాషింగ్టన్‌లో త్రైపాక్షిక సంభాషణలలో పాల్గొన్న భారతప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ ఎన్. డి. గులాటీని వారు కలుసుకొంటారు. మే 16 వ తేదీ ఉదయం ఇక్కడినుంచి కరాచీకి వెళ్లుతారు.

బ్యాంకు పనివారి బోనస్ తగాదా

56 కుపూర్వం ఇవ్వనక్కర లేదని సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 12: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలతోసహా దేశంలోని వివిధ బ్యాంకులు దాఖలు చేసుకొన్న ఏడు అప్పీళ్ళను సుప్రీం కోర్టు నేడు అనుమతించింది. 1956 లో జరిగిన సవరణకు పూర్వం, బ్యాంకింగ్ కంపెనీల చట్టంలోని 10 వ నిబంధన, బ్యాంకు ఉద్యోగులకు పారిశ్రామిక సంబంధమైన బోనస్‌ను మంజూరు చేయటాన్ని నిషేధిస్తున్నదని భావిస్తూ సుప్రీంకోర్టు వీటిని అనుమతించింది.

ఈ చట్టంలోని 10 వ నిబంధన యీ విధంగా వుంది: "ఒక కంపెనీ లాభాలలో వాటాగా ఏ వ్యక్తికైనా ప్రతిఫలం ముట్టుతున్నప్పటికీ, ఆ వ్యక్తిని ఏ బ్యాంకింగ్ కంపెనీ గూడా ఉద్యోగంలో కితీసుకోరాదు."

కార్మికులకి ఇచ్చే బోనసు, కంపెనీ లాభాలలో వాటాయే; ప్రతిఫలం కూడాను. కాబట్టి 10 వ నిబంధన ప్రకారం బోనస్ ఇవ్వడానికి వీలులేదు అని న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్ తీర్పులో పేర్కొన్నారు.

బొంబాయి, మే 12: 2 లక్షల మంది పైచిలుకు బొంబాయి జవుళికార్మికులకు దాదాపు 175 లక్షల రూపాయల బోనస్ లభిస్తుందని, రాష్ట్రీయ మిల్లు మజ్‌దూర్ సంఘం నేటిరాత్రి ఒక ప్రకటన చేసింది. ఈ బోనసు 1957 వ సంవత్సరానికి.

చెక్ పోలండ్‌లకు స్థానం: రష్యా పట్టు

(1 వ పేజీ తరువాయి)

హెర్టర్ చెప్పారు.

నిన్నటి సమావేశానికి శ్రీ గ్రోమికో అధ్యక్షతి వహించారు. సమావేశ ప్రారంభానికి ముందు శ్రీ హెర్టర్, శ్రీ మారిస్ కవ్ డీ మర్విల్లి వేర్వేరుగా శ్రీ గ్రోమికోను కలుసుకొని ఇష్టాగోష్ఠి సంభాషణలు జరిపారు.

హెర్టర్ ప్రయత్నం

పోలెండు చెకోస్లావాకియాలు పాల్గొనే అంశంపై చర్చ వాయిదా వేస్తూ, ప్రాక్పశ్చిమాల వివాదాల పరిశీలన ప్రారంభించేటట్లు చేయడానికి శ్రీ హెర్టర్ నేడు ప్రయత్నిస్తారని తెలుస్తున్నది. ఈ వేళ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు.

ఈ అంశంపై చర్చను శ్రీ గ్రోమికో నేటికి వాయిదా వేశారు. ఈ వేళ చర్చ సాగించాలనే బిటనీ, ఫ్రాన్సు కోరుతున్నవట. ఆ దేశాలతో సంప్రతించకుండానే శ్రీ హెర్టర్ పై నిర్ణయం జరిపారని తెలుస్తున్నది. ఈ ప్రయత్నం సఫలమైతే కొలది రోజులలో నే జర్మనీ సమస్య పరిష్కారానికి పశ్చిమరాజ్యాలు సంయుక్తంగా ఇటీవల తాము ఆమోదించిన పథకాన్ని ప్రతిపాదించగలవట. ఈ పథకాన్నుసరించి జర్మనీ సమస్యను మూడు దశలలో కొన్ని సంవత్సరాలలో పరిష్కరించడానికి యత్నం జరుగుతుందని తెలుస్తున్నది.

మొదటిదశలో తూర్పు పశ్చిమ జర్మనీలమధ్య రాజకీయేతరమైన వ్యవహారాలలో సంబంధాలు పెంపొందించడం జరుగుతుంది. రెండవదశలో యూరోపు భద్రతకు, నిరాయుధీకరణానికి ఏర్పాట్లు జరుగుతవి. ఆఖరిదశలో స్వతంత్ర ఎన్నికలద్వారా జర్మనీ ఏకీకరణం, ప్రాక్పశ్చిమాల సాయుధ బలాలను పరిమితం చేయడము, ఐక్య జర్మనీతో శాంతి సంధి జరుపుకొనడము కార్యక్రమం.

యల్లారెడ్డిపేట పంచాయతీ ఎన్నిక

నిలుపుచేస్తూ హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాదు, మే 12: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మెదకుజిల్లా, సిద్ధిపేట తాలూకా, యల్లారెడ్డిపేట గ్రామకాపరస్తుడు సీతయ్య పెట్టుకున్న రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య దాఖలుచేసుకొని పంచాయతీ ఎన్నికను నిలుపుచేస్తూ వుత్తర్వు చేశారు. ఈ నిర్ణయాన్ని తంతిద్వారా తెలియజేయవలసినదిగా న్యాయమూర్తి ఆదేశించారు.

శ్రీ సీతయ్య తనఅర్జీలో 'పత్రి'లో వాటా ప్రభుత్వంక్రింద ప్రతిఫలం లభించే ఉద్యోగం క్రిందకి వస్తున్నదంటూ పంచాయతీ చట్టంలోని పరతులకు ప్రభుత్వం ఇస్తున్న నిర్వచనమును సవాలుచేశారు.

ఇల్లాంటి స్వభావం కలిగిన మరో రెండు రిట్ దరఖాస్తులనుగూడా న్యాయమూర్తి దాఖలు చేసుకున్నారు. గత వారం కనకాల జొన్నె పంచాయతీ ఎన్నికను నిలుపుచేస్తూ న్యాయమూర్తి వుత్తర్వు ఇచ్చినసంగతి తెలిసిందే. ఈ దరఖాస్తులన్నీ తెలంగాణా గ్రామాధికారి సంఘం మద్దతుతో దాఖలు అవుతున్నాయి.

శ్రీ సీతయ్య దాఖలుచేసిన రిట్ దరఖాస్తులో అర్జీదార్ల తరఫున శ్రీయుతులు డి. వి. రెడ్డి రంగులు, డి. శ్రీరామశాస్త్రి హాజరయ్యారు.

సగరి పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

సగరి, మే 13: సగరి మేజర్ పంచాయతీబోర్డు అధ్యక్షుడుగా శ్రీ ఎ. కె. వెంకటరమణ నేడు నిరాక్షేపంగా ఎన్నికైనారు. పంచాయతీబోర్డు సమావేశానికి చంద్రగిరి డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ వై. వి. రమణారెడ్డి అధ్యక్షతి వహించారు. పదిమంది సభ్యులు హాజరైనారు. అధ్యక్షులవారికి శ్రీ పంకజాక్షయ్య తెలియజేసిన శ్రీ ఎన్. శ్రీనివాసన్ ప్రతిపాదించగా శ్రీ ఎన్. వెంకటమణి బలపరిచారు.

వివాహం

బళ్ళారి, మే 10: మాజీ ఆంధ్ర రాష్ట్ర మాజీ రెవెన్యూమంత్రి శ్రీ మహమ్మద్ నీతి రామారెడ్డి లవ కుమార్తె చి॥ సౌ॥ సుధలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తిమ్మరుసు శ్రీ నీలం రామచంద్రారెడ్డి ఇద్దరి వివాహం జరిగింది. ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి, మద్రాసుమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

రైల్వేలలో అవినీతి నిర్మూలనమార్గం

జగ్జీవనరాం సూచన

న్యూఢిల్లీ, మే 12: అవినీతినిర్మూలనకు ఒక నిర్దిష్టమైన మార్గాన్ని అనుసరించాలని రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ కోరారు. లంచాలు తీసుకొన్న తరువాత శిక్షించటంకంటె, అసలు యీ అవినీతిని నిరోధించటానికి గట్టిచర్యలు తీసుకోవాలని, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ రైల్వేమంత్రి సూచించారు. భారతదేశంలోని రైల్వేలు, కంపెనీల హయాములో ఉన్నప్పుడు, లంచగొండితనం జోరుగా ఉండేదనీ, అది వారసత్వంగా మనకు సంక్రమించటం దురదృష్టమనీ వీరు తెలియజేశారు. ఈ వారసత్వాన్ని అధిగమించటానికి వేయికళ్లతో ఎప్పుడూ కనిపెట్టి ఉంటం అవసరమున్నారు. పాలక అధికారులు, ఎజిలెన్స్ సంస్థలమధ్య ఎంతో సహకారంఉంటేగాని యీ పని సాధ్యంకావన్నారు,

అవినీతి అభియోగాల దర్యాప్తు గరిష్ఠ వేగంతో జరగాలనీ, నేరం రుజువైనప్పుడు, వెంటనే శిక్షపడాలనీ గూడా శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు.

కమ్యూనిస్టుపార్టీ పాపాలు

కేరళఅంతటా త్వరలో ఆందోళన ప్రారంభం

న్యూఢిల్లీ, మే 12: కమ్యూనిస్టుపార్టీ చేసిన పాపాలను అన్నిటినీ ఉటంకించి, ఆ నేరాలు ప్రాతిపదికగా కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపై, ప్రతిపక్ష కాంగ్రెస్ సంఘం, రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ఒక ఆందోళనను లేవదీస్తుందని, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ నేడిక్కడ వెల్లడిచేశారు.

దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాటైన ఒక ఉపసంఘం, యీ నేరారోపణ పత్రాన్ని తయారు చేస్తున్నదనీ వీరన్నారు. ఈ ఉపసంఘం యీ విషయమై కృషి చేస్తున్నదనీ, ఆందోళన ఉద్యమం వెంటనే ప్రారంభం అవుతుందనీ, కేరళ మాజీ ముఖ్యమంత్రి శ

నేడే చూడండి!
వరలక్ష్మీ పిక్చర్స్ వారి
వీరభాస్కరుడు
రేలంగి. రాజనాల. కృష్ణ. యస్. వర్మ. బాలకృష్ణ. పేకేటి
ఉదయకుమార్. యస్. వరలక్ష్మి. కన్నాంబ.
సూర్యకాంతం. సూర్యకళ.
దర్శకత్వం. పి. పుల్లయ్య.

రేలంగి సన్మానం

సుప్రసిద్ధ హాస్య నట శేఖరుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు గురువారం 14-5-59 తేదీని సాయంత్రం 5 గంటలకు వాణి మహల్ లో, వారు నూరు చిత్రాల్లో నటించిన సందర్భం పురస్కరించుకుని శ్రీ వి. నాగయ్యగారి అధ్యక్షతను బ్రహ్మాండమైన సన్మానసభ జరుగును. పట్టణంలోని తెలుగు కళాకారులు, పురప్రముఖులు పాల్గొనవలసిందిగా ప్రార్థన. ఇట్లు,

ఆంధ్ర ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్.

సంధ్యాల మున్సిపాలిటి

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు 21-5-1959 వ తేదీ సాయంత్రము 4 గంటలకు ఆఫీసులో మున్సిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడి అదే దినము సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. ఆఫీసు పనిచేయు కాలములో టెండరు ఫారము ఒకటికి రు. 1/- చొప్పున మున్సిపల్ ఖజానాలో చెల్లించి మున్సిపల్ ఇంజనీరుగారినుండి పొందవచ్చును. మిగతా విషయములు ఆఫీసునందు కనుగొనవచ్చును.

నెం.	పని వివరము	డిపాజిటు మొత్తం	డిపాజిటు మొత్తం
		రు.	రు.
1.	22 మరియు 23 వీధులలోని S. S. నెం. 259 మరియు 229 (భాగం)లో సిమెంటు కాంక్రీటు పర్చేసు చేయుటకు	8,400/-	170/-
2.	బైపాస్ రోడ్డును రైజు చేయుటకున్ను, మరియు అదే A. K. రోడ్డు జంక్షనునుండి తోట లైనుకు పోవు క్రాస్ రోడ్డువరకు మెటలింగు చేయుటకు	1,300/-	65/-
3.	నూనె పల్లె S. S. నెం. 459 తలారి వెంకటన్న ఇంటిదగ్గరి బండిలు కొలువనుండి S. S. నెం. 444; 440; 441 మరియు 457 మీదుగా S. S. నెం. 445 లో పున్నటు వంటి సిమెంటు కాంక్రీటు కొలువను కిలుపుచూ బండిల కొలువ.	1,000/-	50/-
4.	ఆక్రమణలు తీసివేసిన తరువాత 1 వ వీధి భాకలివారి సంగు; 8 వ వీధి బస్ స్టాండు సందు; 9 వ వీధి రామస్వామి దేవాలయము సందు 10 వ వీధి తెలుగుపేట; మరియు 29 వ వీధి టెక్కె సంగులలో వదలబడిన సి. సి. పర్చేసు మరియు కొలువలు వేయుటకు	1,100/-	55/-

(సం) పి. సి. లింగం.
కమీషనరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ఎమ్. బి. బి. ఎస్. ఫలితాలు

వాల్తేరు, మే 11: ఆంధ్ర విశ్వవిద్యాలయం అగ్రగ్రాహ్యత 1959 ఏప్రిల్ లోనే జరిగిన ఈ కింది పరీక్షలలో ఆయా విద్యార్థులు కృతార్థులైనారు.

ఎమ్. బి. బి. ఎస్.

మొదటి సంవత్సరం

మొదటి పార్టు కెమిస్ట్రీ (ఆర్గానిక్ మరియు ఫిజికల్)

654 656 657 658 659 660 661 662 664 665 666 667 668 669 672 673 675 676 678 679 681 682 683 684 685 686 687 688 690 691 692 693 694 695 696 697 698 700 701 702 703 705 706 707.

655 670 671 674 677 680 699 నంబర్లు ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

ఎమ్. డి. డిగ్రీ పరీక్ష

రెండవ బ్రాంచి (బాక్టీరియాలజీతో సహా పాతాలజీ).

661.

రెండవ బ్రాంచి - బి (పాతాలజీతో సహా బాక్టీరియాలజీ): ఎవరూ కృతార్థులు కాలేదు.

విశాఖపట్నంలో రు 16 వెలనగలచోరీ

పోలీసు శాఖాలన్నింటికి హెచ్చరిక

హైదరాబాదు, మే 13: ఇటీవల విశాఖపట్నంలో ఒక ఇంట్లో 16 వేల రూపాయల విలువగల నగలు, ఇతర వస్తువులు చోరీ జరిగింది. నగలను తస్కరించటానికి దొంగలు గోడలుపాకి ఇంట్లో ప్రవేశించివుంటారని అనుకుంటున్నారు. ఈ సందర్భంలో విశాఖపట్నం పోలీసులు రాష్ట్రంలోని అన్ని పోలీసుశాఖాలను హెచ్చరించారు.

'రైతులకిచ్చే మిగులు భూమిలో 3-వవంతు పంట లెవీగా వసూలు'

అభివృద్ధిపనులకు డబ్బు సమకూర్చే ఉపాయం: మద్రాసుమంత్రి ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 12: భూమి వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, అభివృద్ధి కార్యక్రమాలకు తగినంత మొత్తాన్ని లభింపజేసే ఒక పథకాన్ని కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలోని ప్లానింగ్ నిపుణులు, సూక్ష్మంగా పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది. ఈ పథకాన్ని మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించారు. నాగపూర్ తీర్మానం ప్రకారం, గరిష్ఠ కమతాన్ని నిర్ణయించిన మిమ్మట కొంత భూమి మిగిలిపోతుంది. దీనిని స్వాధీనం చేసుకొనే రైతు యజమానులనుంచి నిర్బంధంగా పంటలెవీ వసూలు చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం యిందులో సూచించారు. నాగపూర్ తీర్మానం పేర్కొన్నట్లు సహకార సంఘాలద్వారా కాకుండా, కొత్తగా సాగుచేసే రైతులకు యీ మిగులు భూమిని పంపిణీ చేయాలని ఈ పథకంలో ఉన్నట్లు చెపుతున్నారు.

భూమి నీరు, తాను తిసుకొన్న భూమి కిమ్మటు నాయిదా ఈ రెండూ కలిసి వచ్చేటట్లు, పంటలో మూడవ వంతును, యీ కొత్త యజమాని, ప్రభుత్వానికి పన్ను కట్టాలని శ్రీ సుబ్రహ్మణ్యం ఇందులో ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా తమ రాష్ట్రంలో వసూలయ్యే మొత్తం 25 కోట్ల దాకా ఉండవచ్చునని వీరు అంచనా వేశారు.

విశ్వవిద్యాలయ సహాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్, ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్, మాజీ కార్మిక మంత్రి శ్రీఖండూభాయ్ దేశాయ్, పార్లమెంటు అంచనాల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ బల్వంత్ రాయ్ మెహతాలు, ఈ పథకాన్ని విమర్శిస్తూ మాట్లాడారు. అయితే ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. సి. ఆర్. వి. రావు మాత్రం శ్రీ సుబ్రహ్మణ్యం పథకాన్ని సమర్థించారు.

ఉపాధ్యాయుని దుర్మరణం సందర్భంలో 5 గురి అరెస్టు

ఒంగోలు, మే 11: ఒంగోలు తాలూకా దైవలరాయపురం గ్రామంలోని ఉపాధ్యాయుడు కె. బసవశంకరం మరణం సందర్భంలో కె. వెంకయ్యనూ ఇంకా నలుగురినీ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎమ్. ఖాదిమ్ హుస్సేన్ అరెస్టుచేసి ఒంగోలు న్యాయశాఖ రెండవతరగతి మేజస్ట్రేట్ శ్రీ జె. వి. రామమోహనరావు ఎదుట హాజరు పెట్టారు. అయిదుగురినీ నిర్బంధంలో ఉంచవలసిందిగా మేజస్ట్రేట్ ఉత్తరువు చేశారు. బసవశంకరం శవం కిందటి నెల 18 న ఒక చెట్టుకు వేలాడుతూ కనిపించిన సంగతి పాఠకులకు తెలిసినదే. (స్వ. వి.)

పారాట్రూపర్లకు స్త్రీ నాయకత్వం

కలకత్తా, మే 12: భారత వైమానికదళం వైద్యవిభాగపు పారాట్రూపర్లకు ఇకనుంచి ఒక పాతికళ్ల యువతి నాయకత్వం వహిస్తుంది. ఈమె పేరు కుమారి గీతా చాందీ, ఎత్తునుంచి దూకడంలో త్వరలో ఈమె ఆగ్రాలో 45 రోజులపాటు శిక్షణపొందనున్నది. 1957లో ఈమె భారత వైమానికదళంలో చేరింది. కలకత్తా వైద్యకళాశాలలో పట్టభద్రురాలు.

పారాట్రూపర్ల దళంలో చేరిన మొదటి భారతీయ వనిత ఈమెయే.

సముద్రంలో పడి ఇద్దరి మరణం

ఒంగోలు, మే 11: ఇక్కడికి పది మైళ్ళదూరంలోని కొత్తపట్టణం దగ్గర సముద్రంలో స్నానానికి వెళ్ళి షేక్ బుడేసాహెబ్, షేక్ రహీంతుల్లా మరణించారు. ఒంగోలునుంచి సముద్ర స్నానానికి 10 మంది నెల్లూరు. వారిలో పైన వివరించిన ఇద్దరికీ ఈతరానంగున యీ దుస్సంఘటన జరిగింది. స్వ. వి.

పచ్చి ఎరువు వాడితే ఎకరానికి 238 పౌన్లమిగులుపంటసాధ్యం

న్యూఢిల్లీ, మే 12: ప్రస్తుతం ఎకరానికి రాబడాపు 10 మణుగుల ధాన్యం రాలుతూ వుంటే, పచ్చి ఎరువులను వాడడంవల్ల ఆ రాలుబడేని ఎకరాకు 238 పౌనులు చొప్పున పెంచవచ్చునని కటక్ లో కేంద్ర వరిపంట పరిశోధనా సంస్థ సాగించిన విస్తృతప్రయోగాల ఫలితంగా తేలింది వందపౌనుల అమ్మోనియం సల్ఫేటును వాడితేగాని ఇంతే రాలుబడి సాధ్యంగాదు.

వరి విత్తనాలతోబాటు సైనా అనే పచ్చిఎరువు విత్తనాలను ఎకరానికి 15 పౌనుల చొప్పున చల్లితే, పంట హెచ్చుతుంది. విత్తు వాటేటప్పుడు యీ ఎరువు విత్తనాలను ఒక చోట్ల చల్లితే ఎకరానికి 40 పౌనులచొప్పున ఆ ఎరువు విత్తనాలులభించాయి. వీటిని మరుసటి సంవత్సరం ఉపయోగించవచ్చును.

విజయవంతమయిన 6వ వారం

నేడే చూడండి!

"ముల్లోక నాయకుడైన
మురికి గుంటలో
దొర్లినా
బిడ్డ బిడ్డే"—

"కాశీ కళాతపస్వి
వాడిలో కంళకాన్ని కాదు
నే చూచేది - అది నా
కళ్ళకు కనిపించదు"—

—విశ్వంబరశాస్త్రి.

శారదా వారి
జయభేరి
దర్శకత్వం.. పి. పుల్లయ్య బిఏ
నవయుగ బికటి.

"కళ్యాణ మహోత్సవము."

ది 17-5-1959 లగాయితు ది 23-5-1959 ఆఖరు వరకు శ్రీ శ్రీ శ్రీ వీర వెంకటసత్యనారాయణస్వామివారి కళ్యాణమహోత్సవము అన్నవరక్షేత్రమున జరుగును. ఏకాదశి ది 18-5-1959 రాత్రి కళ్యాణము జరుగునుగాన భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారి వ్రతములు జరిపి తరింప ప్రార్థన.

కె. కృష్ణారావు, బి యే., దేవస్థానము మేనేజరు అన్నవరం, తూ॥ గోదావరిజిల్లా.

శ్రీ రాజా ఇనుగంటి వేంకట రాజగోపాల సత్యకృష్ణారావు బహద్దూర్ వారు కర్మకర్తలు.

గ్రామపరపతి సహకార సంఘం అధ్యక్షునికి శిక్ష

నమ్మకద్రోహం, ఫోర్జరీ నేరాలకు

కడప, మే 11: నమ్మకద్రోహం, ఫోర్జరీ నేరాలకు చిట్టెం రామయ్యకు ఏడు సంవత్సరాల కఠినశిక్షను కడప అదనపు సెషన్సుజడ్జి శ్రీ ఎమ్. నజముద్దీన్ విధించారు. ప్రొద్దుటూరు తాలూకా వాగాయపల్లి గ్రామంలోని బహుళార్థ సాధక పరపతి సహకార సంఘం అధ్యక్షుడుగా 1951-52 లో అప్పులుగా రైతులకు పంపిణీ చెయ్యడానికి వచ్చిన రు 1,541-8-0 సు రామయ్య దుర్వినియోగం చేశాడనీ, అప్పు తీసుకున్నవారు తిరిగి చెల్లించిన సొమ్మును సెంట్రల్ బ్యాంకుకు చెల్లించలేదనీ నేరారోపకులు ఆరోపించారు. అప్పు తీసుకున్నవారిలో ఒకరి వేలిముద్రను రామయ్య ఫోర్జరీ చేశాడనికూడా ఆరోపించారు.

నేరారోపకుల తరపున కడప సహకారసంఘాల డెప్యూటీ రిజిస్ట్రారు, కమలాపురం టెరిటోరియల్ ఇన్స్పెక్టరు, సబ్ ఇన్స్పెక్టరుతో సహా 14 గురు సాక్ష్యులను విచారించారు.

ముద్దాయి నేరం చెయ్యలేదని వాదించాడు. ముద్దాయి నేరం చేసినట్టు నేరారోపకులు స్పష్టంగా ఋజువు చేశారంటూ రెండు నేరాలకూ చెరి ఏడుసంవత్సరాల కఠినశిక్షను అదనపు సెషన్సుజడ్జి విధించారు. శిక్షలను ఏకకాలమందు అనుభవించాలి. గ్రామాలలోని ప్రజల ఆర్థికాభ్యున్నతికి దోహదించిన సహకారోద్యమానికి చెడుపు తెచ్చే ఇటువంటి నేరాలకు కఠినశిక్ష అవసరమని అదనపు సెషన్సుజడ్జి అన్నారు. నియమాలు, నిబంధనలూ అనేవి ఉన్నా భాగ్యతిగల పదవులలో ఉండేవారు నిజాయతీపరులుగా ఉండడం అవసరమన్నారు.

ముద్దాయితరపున శ్రీ ఎన్. సి. గంగిరెడ్డి వాదించారు. (స్వ. వి.)

ఒంగోలులో వర్తకుల హర్తాళ్

ఒంగోలు, మే 11: ఒంగోలులోని వాణిజ్యపన్నుల వసూలుశాఖ సహాయోద్యోగి శ్రీ డి. వీరభద్రరావు వర్తకపట్ల నిరసనగా పట్టణంలోని వర్తకులందరూ ఈనెల 8 న హర్తాళ్ జరిపారు. ఆ సందర్భంలో ఈనెల 7 న శ్రీ ఎన్. పున్నారావు అధ్యక్షతన జరిగినసభలో పైన వివరించిన అధికారి ప్రవర్తనపట్ల నిరసన తెలియజేస్తూ తీర్మానాలు పొట్టి వీరయ్య శెట్టి, తాతాచిన కన్నయ్య, పి. ఆదిశేషు, డి. రంగనాథం గుప్తం సుబ్బారాయుడు, పల్లముల్లి శ్రీరంగనాయకులు, కె. శ్రీమన్నారాయణ, పి. రాజగోపాలు తాతా వెంచు రామయ్యగారలు ప్రసంగించారు. పైఅధికారి ప్రవర్తనపరించి దర్యాప్తు జరిపించి తగుచర్య తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. (స్వ. వి)

P. S. G.

ఎలెక్ట్రిక్ మోటార్లు. సెంట్రిఫ్యూగల్ పంపులకు, కర్నూలు, అనంతపురం, కడపజిల్లాలకు రీజనల్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమితులైనామని ప్రకటింప సంతసించుచున్నాము.



పంచదార ధరలు

—నోటీసు—

దక్షిణ ఇండియాలో గత రెండు మాసాలుగా పంచదార చిల్లర ధరలు పెరిగిపోవడం దక్షిణ ఇండియా పంచదార మిల్లుల సంఘంవారు, చాలా ఆదుర్దాతో గమనించుచున్నారు.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరురాష్ట్రాలు కలిగిన దక్షిణ ఇండియాలో పంచదార ఉత్పత్తి గత సాలుకంటే అధికంగానే వుంటూన్నది.

అందుచేత చిల్లర, టోకు వర్తకులు తగిన లాభం పొందుటకు తగిన అవకాశమిస్తూ, పై సంఘంవారు పంచదారను ధారాళముగా ఫ్యాక్టరీవద్ద లభించే ధరలకే విక్రయింప యోచ్చాటుచేయుచున్నారు. కావున ఇది మొదలు పంచదార వాడకందార్లకు 1 పౌను పంచదార 52 నయాపైసలకు మించకుండను, లేక 3-1/8 పౌనులు గల వీసె పంచదార రు. 1-63 నయాపైసలకు లభించగలదు.

క్రీడారంగం

సెంట్రల్ పోలీస్‌లైన్స్‌కు నైజామ్ గోల్డ్‌కప్

ఫైనల్‌లో రెండుగోల్సుతేడాతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఓటమి

హైదరాబాదు, మే 12: ఇక్కడి గోషామహాల్ పోలీసు స్టేడియమ్‌లో నేటిసాయంకాలం నైజామ్ గోల్డ్‌కప్ ఫుట్ బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో అంబర్‌పేట సెంట్రల్ పోలీస్ లైన్స్ జట్టు 4-2 గోల్సుతో అంధ్రప్రదేశ్ పోలీసు (లోగడ హైదరాబాదు పోలీసు పేరుతో ప్రసిద్ధిచెందిన జట్టు)ను ఓడించారు.

సెంట్రల్ పోలీస్ లైన్స్ ఫార్వర్డ్సు కలిసికట్టుగా చాలా సమర్థంగా ఆడినారు. గోలు చేయడానికి అవకాశాలు కల్పించుకొని వాటిని క్రమంగా వినియోగించుకొన్నారు. పోలీస్ లైన్స్ గెలుపొందడం తగి ఉన్నది.

సెంట్రల్ పోలీస్ లైన్స్ తరపున రైట్ ఇనుషేక్ ఫరీద్ లెఫ్ట్ అవుటు అబ్దుల్లా చెరి రెండుగోల్సు ఆంధ్రప్రదేశ్ పోలీసు తరపున లెఫ్ట్ అవుటు మహమ్మద్ నెరొక గోలుచేశారు.

ఫైనల్ ముగిసిన తరువాత మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బాలకృష్ణ పెట్టి ట్రోఫీని సెంట్రల్ పోలీసు లైన్స్ కెప్టెన్ దొరస్వామికి బహూకరించారు.

జట్లు: సెంట్రల్ పోలీస్ లైన్స్- ఇబ్రహీం పఫీక్ అంజ (సీనియర్), ఆజం (జూనియర్); సుందరి కమర్ ఫజల్, షేక్ ఫరీద్ రహమాన్, దొరస్వామి, అబ్దుల్లా ఆంధ్రప్రదేశ్ పోలీస్-సలీం సాలే (జూనియర్), కలీం, చాంద్ పాషాపాట్రక్, గఫూర్, లాయిక్ సత్యనారాయణ్, సాలే (సీనియర్) జలీఫికర్ మహమ్మద్ యూసఫ్.

ఇన్నింగ్సులో 86 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు:

లీసెస్టర్‌షైర్—8 వికెట్లకు 301 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్సు, 4 వికెట్లకు 163 పరుగులుచేసి రెండవ ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు.

భారతి జట్టు—మొదటి ఇన్నింగ్సు 246. రెండవ ఇన్నింగ్సు—రెండు వికెట్లకు 94.

జయసింహ బాటింగ్ ప్రతిభ

లీసెస్టర్ మే 12: లీసెస్టర్ షైర్ జట్టుకు, భారతజట్టుకు ఇక్కడి జరిగిన మూడురోజుల క్రికెట్ పోటీ నేడు డ్రా అయినది.

ఈ పోటీలో భారతజట్టు ఆట అసంతృప్తికరంగా ఉన్నది. ఫీల్డింగ్ అధ్వాన్నం. చెప్పుకోవదగిన విశేషం ఒక్కటే. అది భారతజట్టు రెండు ఇన్నింగ్సులోను జయసింహ చాలా సమర్థంగా బాట్ చేయడం. జయసింహా మొదటి ఇన్నింగ్సులో 82. రెండవ

శ్రీ వెంకటేశ్వర లంచ్ హోం
భోజన విశ్రాంతి భవనమునకు
బసచేయరండి
సెక్రటేరియట్ రోడు
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 34217. SABA

KHUS KHUS THATTIES
నీలగిరి తెలుపు, సామర్లకోట ఎరుపు
పట్టి వేళ్లి తడికలు అన్ని సైజులలోనూ
దొరకును. వివరములకు:
C. C. Rao Sons, Somalkot,
(E. G. Dt.)

శ్రీ సీతారామగానసభ, తెనాలి
త్యాగరామజయంతి
14 వ మహారాజ్ పురం "గానధీర" బిరుదు యిత్తురు. 15, 16, 17 టి. ఆర్. సుబ్రహ్మణ్యయ్యగారు, బి. రామకృష్ణ, పి. పుణ్యమూర్తి తుమశాస్త్రి 17 సీతాకళ్యాణం కెఎ సేవు.

ప్రముఖకాంగ్రెసువాది శ్రీ రావి గోపాలరావుగారి 5-5-59 న ఆకస్మిక మరణం

పెద్ద పరసులు, సజ్జనులు, అందరి అభిమానాన్ని చూరగొన్న వినయసంపన్నులు. ఇబ్రహీంపట్నం (విజయవాడ తాలూకా) పంచాయతీకి అధ్యక్షులు. జిల్లాకాంగ్రెసునాయకులు శ్రీ కొల్లిపర సూరయ్యగారి అల్లుడు.

అహోబిలం గ్రామ ప్రజలంతా గొప్ప ఉత్సాహంతో జరిపే, పవిత్రమైన కృష్ణానదీ తీరములో అంత్యక్రియలు జరిపి పంతా పాన్ని కొల్లగొంటినాను.

19-5-59 నేడు పెద్దకర్మ జరుగును.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, 87 Thambu Chetty Street. Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5/03.

ఫైండ్రేగ్ గోల్డ్‌కప్పు- బాల్

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్టణం, మే 12: ఫైండ్రేగ్ లీగ్ నిర్వహిస్తున్న శ్రీ గాంధి వాసిరాజు మెమోరియల్ గోల్డ్‌కప్ ఫుట్ బాల్ టూర్నమెంటులో నేడు రెండు పోటీలు యంగ్ మెన్స్ స్పోర్టింగ్ క్లబ్ జట్టుకు, విశాఖపట్టణం పోలార్ స్టార్ జట్టుకు జరిగినపోటీ డ్రా అయినది. ఉభయపక్షాలవారు గోలుచేయలేదు. ఆట చాలాబాగా సాగినది. ఆఖరి నిమిషాలలో పెనుపోరు లెఫ్ట్‌అవుటు తిన్నినబంతి క్రాస్ బాల్‌కు తగిలింది.

అంతకుముందు జరిగిన పోటీలో బ్రిటిషుంటు జాలీ బ్రదర్స్ జట్టు 2-1 గోల్సుతో విశాఖపట్టణం పోర్టు జింఖానాను ఓడించారు. జింఖానా గోల్ కీపర్ ఎమ్. జి. మూర్తి చాలా సమర్థంగా ఆడినారు. లేకపోతే బ్రిటిషుంటు జట్టు ఇంకా చాలా గోల్సుచేసి ఉండేవారు.

ఫుట్ బాల్ నుంచి యిన్ఫీరమణ

హైదరాబాదు, మే 12: భారతి ఆట లెఫ్ట్ అవుటుస్థానం అలంకరించిన సుప్రసిద్ధ ఆటగాడు మోయిన్ సుద్దీన్ మొదటితరంగతి ఫుట్ బాల్ నుంచి విరమించు కొనడానికి నిశ్చయించినట్లు ప్రకటించారు.

మోయిన్ వయసు 38 సంవత్సరాలు సంతోష్ ట్రోఫీ పోటీలు ఏర్పాటు చేసినప్పటినుంచి ఇంతవరకు 15 సంవత్సరాలపాటు హైదరాబాదు తరపున ఆ పోటీలలో పాల్గొన్నారు. 18 సంవత్సరాలపాటు సికింద్రాబాదు పోలీసుతరపున ఆడినారు. ఆయన కెప్టెన్‌గా ఉండగా సికింద్రాబాదు పోలీసుజట్టు పోటీలలో పాల్గొని కనబరచిన ఘనవిజయాలు సాధించారు.

హెల్సింకీ ఒలింపిక్స్‌లోను, టోకియోలో ఆసియా క్రీడోత్సవంలోను మోయిడీ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.

ఫిలిపీన్స్, భారత దేశాల టెన్నిస్ పోటీ

కలకత్తా, మే 12: డేవిస్ కప్ టెన్నిస్ టూర్నమెంటు తూర్పు మండలం ఫైనల్‌లో ఫిలిపీన్స్, భారతదేశాల పోటీ కలకత్తా సౌత్ క్లబ్‌లో మే 16, 17, 18 తేదీలలో జరుగుతుంది.

ఫిలిపీన్స్ జట్టు—ఎఫ్. సి. ఆంపన్, ఆర్. జేగో, యువాన్ మహూసీ, ఎమ్. డంగో (జూనియర్) భారతజట్టు- నరేష్‌కుమార్, ఆర్. కృష్ణన్, ప్రేమ్‌జిత్ లాల్.

మొదటి రోజున రెండు సింగిల్స్ పోటీలు, రెండవరోజున డబుల్స్‌పోటీ ఆఖరిరోజున తితిమ్మా రెండు సింగిల్స్ పోటీలు జరుగుతాయి.

మద్రాసుహాకీ పోటీ డ్రా

మద్రాసు, మే 13: మద్రాసు హాకీ సంఘం ఇన్వితేషన్ హాకీ టూర్నమెంటులో గతిసాయంకాలం భోపాల్ బూన్‌కు, సికిందరాబాదు గోవర్స్‌కు జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయపక్షాలవారు గోలుచేయలేదు.

మార్కెట్ ధరలు:

హైదరాబాదు

హైదరాబాదు, మే 13:
(శ్రీ కోట్హారు పితయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 పన్నబియ్యం కి.	66.72పా.73.82
2 దొడ్డబియ్యం	56/57
3 అక్కుబిళ్ళబియ్యం	58.75/60
4 19 పంచదారబియ్యం	55.50/60.00
5 కొటబియ్యం	50/51
11 కోడిజొన్నలు	40/43.25
12 చిరుతిజొన్నలు	33.00/33.50
13 పసుపు	88/90
15 కందులు	68.62
16 ఎర్రకందులు చిన్నవి	50.00/60.75
17 పెసలు	55.00/65.00
18 మినుములు	57/60
20 శనగలు	49.50/50.00
21 ఉలవలు	37.75
22 వెల్లలు	57/68
23 మిర్చి	200/225
24 చింతపండు	100/138
25 ఉల్లిగడ్డ	12/15.50
26 గోధుమలు	70/76
27 ఎఱ్ఱగోధుమలు	63/65
29 కుసుమలు	55/60
30 నువ్వులు	85/105
31 ఇలాతిపలుకు చిన్నది	64/69
32 ఇలాతిపలుకు పెద్దది	85/105
33 ఆముదాలు	71/72
34 పత్తిగింజలు	41.00/41.30
35 నూనె 12 శేర్లు	18.88
36 పెద్దకందిపప్పు	88/90
37 చిన్నకందిపప్పు	78/83
38 మినపప్పు	73/75
39 పెసరపప్పు	80/90
40 శనగపప్పు	59/60
41 సీరశనగపప్పు	70
42 లంకపప్పు	61
43 నవిగూలు	127.50/131.25
44 ఇలాతికాయ	

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 14:

పసరసు (చిల్లరధర)	రు. 79-0-0
పెట్లా బంగారం తులం	121-8-0
నూసా బంగారం	రు. 119-8-0
వండి డిమ్మెలు రెడి(100తు)	198-8-0
వండి చిల్లరధర (తులం)	2-1-0

ఆముదం

500 తిరుపత్తూరు	330

చక్కెర

(2 మం)

పారిస్ 'N'	114.00
కలకత్తా	118.31

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, మే 12:

జూలై వాయిదా ధరలు ఈవేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	35.17
ముగింపు ధర	35.09

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 13:

వండి రెడి	రు. 194 13-0
బంగారం రెడి	రు. 119 2 0
పసరసు	రు. 77-2 0

ఆకాశవాణి

శుక్రవారం, మే 15

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె॥ వా॥ 7-15 ఎం. సీతారామానుజాచారి 7-40 (విజయవాడనుండి రిలే) 8 ఆం॥ వార్తలు 8-15 హిందీలో వా॥ 8-30 భజన్.

మ॥ 12-30 శ్రీసంసారి (హిందీ) 1 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-30 గీత్, భజన్ 1 50 తెలుగులో వా॥ 2 వీణ: నిలయవిద్యాంసుడు 2-10 ఉర్దూలో వా॥ 2-20 (బి) వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూ నాటిక 6-45 సుగమ్ సంగీత్ 7 తెలుగు వార్తలు 7-15 గాంధీచర్చ (హిందీ) 7-30 కర్ణాటక సంగీతకచేరీ 9 ఆంగ్ల వార్తలు 9-00 ఉర్దూలో వా॥ 9-30 (ప్రసిద్ధపరిశోధకులు హ్యూరీ: ప్రసంగం 9-40 (విజయవాడనుండి రిలే) 9-50 భీమ్‌సేన్ జోషీ: రాగ్ పూరియా 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥. 6-30 ఎ వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎమ్. సీతారామానుజాచారి 1 (ఎ) వలె 1-50 తె. వా. 2 (ఎ) వలె 2-10 వీణ: నిలయవిద్వాంసుడు.

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వలె 9-15 (విజయవాడనుండి రిలే) 9-30 (ఎ) వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని: పెరుగుండ రామాయణ కీర్తనలు 7-0 తె. వా. 7-15 ఎమ్. సీతారామానుజాచారి (హైదరాబాద్ నుండి రిలే) 7-40 గాంధిచర్చ 8-0 ఆంగ్ల వా. 8-15 హిందీ వా.

మ॥ 12-30 జి. కె. సుబ్రహ్మణ్యం 1-0 కార్మికులకార్యక్రమం 1-30 లలిత సంగీతం 1-50 తె. వా.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రా. కార్యక్రమం 7-0 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 కె. పట్టమ్మాళ్ (మద్రాసు నుండి రిలే) 9-0 ఆంగ్ల వా. 9-15 ఘంటారావం అమరేంద్రనాటిక 9-30 లలిత సంగీతం. 9-50 జి. కె. సుబ్రహ్మణ్యం. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది ప్యాడిల్ గర్ 7-10 పేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తె. వా. 7-30 (తిరుచ్చినుండి రిలే) 8 మధురగీతం.

మ॥ 1 మాదర్ నిగష్పి 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 గీత మంజరి 2 తె. వా.

సా॥ 5-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు 5-45 గాంధీచర్చ; తమిళ ప్రసంగం, ఎ. సుబ్బయ్య భజన్ 6-05 ప్రాంతీయ కెయిదిగళ్ 6-15 గ్రామ నిగష్పిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తె. వా. 7-30 డి. కె. పట్టమ్మాళ్ 9 కదంబం 9-15 వాద్య గోష్ఠి 9-30 'మెలిశై మెట్టుగళ్' 9-45 సంగీత మృతం 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.52 మీటర్లు)

ఉ॥ 6-05 (ఎ) వలె 7-0 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 (ఎ) వలె 8-0 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1-05 దంబం 1-30 ఆం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2-0 లలిత సంగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-0 ఆం. వా. 6-5 (ఎ) వలె 6-15 తమిళ నాటిక 6-30 మన్నార్‌గుడి కృష్ణమూర్తి అయ్యర్ 7-0 తె. వా. 7-15 సంగీతమాల 7-30 (ఎ) వలె 9-0 ఆం. వా. 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.



శ్రేష్ఠమైన
వజ్రములు
మరియు పూచిఇవ్వబడిన
బంగారు
నగలు
సురాజ్‌మల్స్
నమ్మకమైన
నగలవర్తకులు
స్థాపితం: 1895.
313 సేతాజి రోడ్డు, మద్రాసు-1

అస్మకము
కిల్లోస్కర్ స్ప్రింగ్ స్క్రిప్ట్ ప్రొటెక్టెడ్ AC/8/400/440 వోల్టుల తో హౌజన్, మరియు స్టార్టరు లేని ఎలక్ట్రిక్ మోటార్లు 15 హెచ్. పి/1450 ఆర్. పి. ఎం., 15/960, 20/960, 20/1450, 30/960, 40/960, 50/960, 50/1450, 5F/960, 60/1450, 65/1450, 7F/1450, అన్ని పరిమాణములలో ఎలెక్ట్రిక్ పంపింగ్ సెట్లువెంటనే దొరకును. వివరాలకు బాక్సు నెం. 1161 C/o. ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ఆహార - వ్యవసాయశాఖ
51. 1 (P & D) /116589/57/1 రీజనల్ డైరెక్టర్ (పుడ్) మద్రాసు వారికనే, ట్యూటికొరిన్, సెంట్రల్ స్టోరేజి డిపోవద్ద 25-5-59 తేది ఉ॥ 11 గంటలకు, అన్నిటి ఉంగు ఉపయోగము లేని ఫ్లాట్ టైర్ గోనెలు, ఖాళీయిన సిమెంటు డ్రమ్ములు, టిన్నులు వగైరా వేలములో అమ్మబడును. వస్తువు జాబితా, షరతులు, నిబంధనలు ట్యూటికొరిన్, సెంట్రల్ స్టోరేజి డిపో, గోడౌన్ సూపరింటెండెంటు వద్దనుండి ఉచితముగా పొందవచ్చును. విజయవంతమైన పాటదారులు, పాడిన మొత్తములో 25% బయానా సొమ్ము కింద చెల్లించవలెను. DA—540(41